# అమెరికా మారినా మనదేశం లోని 'అమెరికన్లు' మారలేదు

కీర్తిశేషుడైన మన ప్రధాన మంత్రి ఆత్మకు శాంతి కలిగినది. అలీనవిధానాన్ని అమెరికా అంగీకరించినది.

జాన్‌ఫాస్టర్ డల్లెస్, అలీనంగా వుండడమంటే అవినీతికరంగా వుండడమని ప్రకటించెను. కాని, ఆయన కాలధర్మం చెందడానికిపూర్వం పరితపించెను. నాటి రష్యా ప్రధాని కృశ్చేవ్ సైతం దేహాంతం చెందబోవు అమెరికన్ రాజ్యతంత్ర శేఖరుని ఆవేదనను అర్థంచేసుకున్నాడు. మరికొంత కాలం జీవించివుంటే డల్లెస్ అభిప్రాయాలలో మార్పువచ్చేదనే ఆశాభావాన్ని ఆయన వెల్లడించెను.

డల్లెస్ తర్వాతి కాలంలో అమెరికా క్రమేపీ అలీనవిధానాన్ని ఆదరించినది. అభిమానం తనతో మిలిటరీ పొత్తుగలవారి మీద వుండనే వున్నదనుకోండి; అయినప్పటికీ అలీనవిధానం గౌరవనీయమైన పంథాగా అమెరికా దృష్టిలో రూపొందినది.

అమెరికా మారినా మనదేశంలోని 'అమెరికన్లు' మారలేదు. అలీనవిధానాన్ని సవాల్‌చేస్తూనే వచ్చినారు.

ఇప్పుడు అమెరికా విదేశాంగమంత్రి డీన్‌రస్క్ ఏమన్నాడో విన్నారా? దక్షిణ వియత్‌నాం అలీనంగావుంటే అభ్యంతరం లేదట.



ప్రా. మో. రచన సారాంశం: ఒక్క చైనా వారు మినహా మిగిలిన వారంతా వియత్‌నాంలో సమాధానానికి సిద్ధంగా వున్నారు. అమెరికన్ దళాలు మరలి వచ్చిన తర్వాత రెండు వియత్‌నాంభాగాలు ఏకమై ఎర్రటిరాజ్యం ఆ సీమలో వచ్చినా, యుగోస్లావియాలోవలె అది అలీనంగా వుంటే ఆక్షేపణ వుండకూడదు. ఈ ఆసియా యుగోస్లావిక పరిణామం హర్షించదగినది.

అనగా అమెరికా ఇండియావంటి దేశవు అలీనాన్నేగాక యుగోస్లావియావంటిసీమ అనుసరించే అలీన విధానాన్ని ఆమోదించక తప్పదు.

ఇది గొప్పమార్పు. అనుభవం అమెరికాకు ఎన్నో పాఠాలు నేర్పుతున్నది— రష్యాకూ తదితర రాజ్యాలకు నేర్పినట్లే!

దీని పరిణామం? రెండు రకాలైన 'యిజము'లలోని సీమలు క్రమేపీ అలీనం కాగలిగితే, యిజములమధ్య చెలరేగే యుద్ధకాంక్ష (ఉష్ణమైనది లేక శీతలమైనది) ఆగిపోతుంది. సహజీవనం నిజంగా శాంతియుతంగా సాగుతుంది. దాని ఫలితంగా ఈ రెండు (అనగా యిప్పటి రెండు) యిజములను మించి సతత్వం ఒకటి రావచ్చును.

ఇందుకు సాక్షి. ఆర్నాల్డ్ టాయన్‌బీ ఈయన, ఓ. శే. హెచ్. జి. వెల్స్ తర్వాత, ప్రపంచ చరిత్రకారుడుగా ప్రసిద్ధిచెందినవాడు. Story of history చరిత్ర పరిశీలన అనే గ్రంథంలో మన యీ నాగరక జీవనం ఏమి కానున్నదో అనే అంశంపై సూక్ష్మమైన చర్చ చేసినాడు. ఇటీవల ఆయన ప్రకటించిన ఒక వ్యాసరాజంలో రష్యా-అమెరికాల కలయికకు గల కారణాలను నిరూపించెను.

అణుశస్త్ర శక్తి—చైనా మూర్ఖపద్ధతి—స్వేచ్ఛకుగల ప్రాధాన్యం—ఇవన్నీ రెంటినీ కల్పే శక్తులు, కొత్తగా యితరదేశాలు అణుశస్త్రాలను చేస్తే, రష్యా - అమెరికాల ప్రాభవం దెబ్బతింటుంది. అందువలన ఉమ్మడిగా యితర రాజ్యాల అణుశస్త్ర వ్యాపారాన్ని విరోధిస్తూవుంటివి చైనావట్ల కూడా ఈ రాజ్యాలు ఉమ్మడిగా నిల్వక తప్పదు. రష్యాకు కమ్యూనిజం నరిపోయిందిగాని అది మింగిన యూరప్ సీమలకు నరిపోదు. యూరప్‌లోని యితరసీమల నుండి స్వేచ్ఛ అనే వాయువు లోనికిరాక తప్పదు. అప్పుడీసీమలు రష్యాకు తలబరువు కావచ్చును. అందువలన జర్మనీ సమస్యలోకూడా చివరకు రష్యా రాజీ వడక తప్పదు.

ప్రస్తుతం రష్యా-అమెరికాలమధ్య కలహాలనేకం రేగుతున్నట్లు కన్పించినా, కాలపురుషుడు రెంటిమధ్య సమాధానానికే అనుకూలుడు కావచ్చునని తోస్తుంది.

—తరువాయి 10 వ పేజీలో

### లోకసంచారి

ఇంతకుముందే, మనదేశంలో అలీన విధానాన్ని అతినిశితంగా విమర్శించిన ఫ్రాంక్ మోరేస్, గోయెంకా స్వామ్యంలో నడిచే 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' ముఖ్య సంపాదకుడు తన పత్రికలో (18 ఏప్రెల్ 1966) స్వనామధేయంతో ఒక ముఖ్యమైన వ్యాసాన్ని ప్రకటించి, డీన్‌రస్క్ త్రోవకు వెలుగు చూపినాడు.



చదువు సంధ్యలు లేకపోయినా, వూరికి సక్రమంగా రోడ్డు లేకపోయినా, మారుమూల పల్లెల యిళ్ళల్లోకూడా 'డైనింగ్ టేబిల్' వాడ ప్యాషనైపోయింది. వర్తులాకారంలోవుండే డైనింగ్ టేబిల్-హాల్డావేవారి యీడైనింగ్‌సెట్ లండన్‌లో వాడ సరికొత్త ఫ్యాషన్ అది. లండన్‌లో ఫ్యాషన్ అయింది నెల్లూర్లో రాకపోతుందా? బాగా గట్టిచేయబడిన కాగితపుగుజ్జుతో, హైగ్లాస్ ఎనామిల్ పూతతో తళతళమంటూ నున్నగా, విడివిడిగా వర్తులాకారంలో వుండటమే దీని ఆకర్షణ.

## మసానీ-మీనన్

మనమేంచేసినా వీరిద్దరు ఆక్షేపిస్తారు. ఇటుదిరిగితే ఆయన, అటుదిరిగితే ఈయన మనపై విరుచుక పడతారు. టొకార్లోపై మసానీ వ్యాఖ్యను చదువరులు తెలుసుకున్నారు.



సైంటిఫిక్ పరిశోధనకై ఇండియా-అమెరికాల సంయుక్తసంస్థ నిర్మాణం విషయమై మీనన్ దూసుకు గావించాడు. మనకు అమెరికన్ల పెత్తనంగానీ రష్యన్ల పెత్తనంగానీ పనికిరాదు. మన వైజ్ఞానిక శాఖకు సొమ్మిచ్చి అమెరికన్లు సంతృప్తి పడవలెను. జాయింట్-గీయింట్ కాన్తావై.

అమెరికన్ల పెత్తనం, రష్యన్ల పెత్తనం రెండూ సమానమని మీనన్ భావార్థంగా పల్కినందుకు మాత్రం దేశం సంతోషిస్తుంది. ——

### హారం... హారం... దేశభ్రమ్మరి

## మనం తాష్కెంట్ విగ్రహారాధనచేస్తున్నాం పాక్‌వారు ఆవిగ్రహాన్ని పగులగొట్టారు— కిమపి కర్తవ్యం?

తాష్కెంటూలేదు, గీష్కెంటూ లేదనే దాడికి వచ్చింది. ఒకరకన్నట్లు మనం తాష్కెంట్ విగ్రహారాధన చేస్తున్నాం. పాక్‌వారు ఆ విగ్రహాన్ని పగలగొట్టినారు. కిమపి కర్తవ్యం?

పాక్‌వారు యుద్ధానికి తయారవుతున్నట్లు మనం తయారుగావడమే.


కాశ్మీర్ నేంజేస్తాం? పాక్ ఆక్రమిత కాశ్మీర్ భాగాన్నితెచ్చి భారత కాశ్మీర్‌లో కల్పి అఖండ కాశ్మీర్ చేస్తాం.

దీనిని విరోధించే పాకిస్తాన్ పీడ విరగడౌతుంది, సలక్షణంగా ఏక పాక్-భారత రాజ్యస్థాపన చేస్తాం. తూర్పుబంగాళంలో స్వేచ్ఛనుకోరిన ముజీబుర్‌రహమాన్ను బంధించారు. ఇక ఆ ఉద్యమం పెరుగుతుంది. రెండు బంగళాలేకమయ్యే సమయం సన్నమైనది. పిటిటీలిక అసహజం, అవ్యావహారికం.

పాక్ ప్రజలు మనం ఏకమే. గురుజీ (చూ. 'ఆర్గనైజర్' ఏప్రిల్ 10, 1966) నిర్వచనం ప్రకారం 'హిందూ' 'భారత' 'ఇండియా' శబ్దాల అర్థం ఒకటే. సెక్యులరిజం అనగా అన్నిమతాలవట్ల ఆదరం అనికూడా ఆయన అంగీకరించాడు.

ముస్లిములు హిందువులు కావలెనని ఆయన అనడంలేదు. మతం వేరైనా వారు హిందూరాష్ట్రవాసులేనని ఆయన అభిప్రాయం. ర్షియా (ఇరాన్)లోని ముస్లిములవలె భారత-పాక్ ముస్లిములు సంచరించవలెనని ఆయన సూచించెను. ఇస్లాం పెర్షియాలో ప్రవేశించగానే దానిని అవలంబించిన పెర్షియన్లు తమ భాషను మార్చలేదు; అరబిక్‌లోకి వెళ్లలేదు; లిపిమార్చ

—తరువాయి 10 వ పేజీలో


ఇండియన్ స్టాండర్డు ఇన్‌స్టిట్యూటు పరిగణను పొందిన
ఏకైక ప్రథమ నెల్లూరుసంస్థ
ప్లాంట్ ప్రొటెక్షన్ ప్రొడక్ట్సు ప్రైవేట్ లిమిటెడ్,
నెల్లూరు-2 – (ఆంధ్రప్రదేశ్)

వ్యాపార, తదితర వివరములకు

ఆంధ్ర బోన్‌మీల్ కంపెనీ—నెల్లూరు-2.

